గణితం

# అతడి వేళ్ళమీది సంగీతం




కందుకూరి రమేష్ బాబు

# గణితం
# అతడి వేళ్లమీది సంగీతం

కందుకూరి రమేష్ బాబు

# గణితం
# అతడి వేళ్లమీది సంగీతం

సామాన్యశాస్త్రం
రెండో పుస్తకం

**గణితం అతడి వేళ్లమీది సంగీతం**

సామాన్యశాస్త్రం ప్రచురణ–2
అక్టోబర్, 2005
ప్రతులు : 1000

చేయూత : నల్లమడుగు సురేందర్

వెల : వ్యక్తుల కోసం రూ. 10/–
సంస్థలు, కార్యాలయాలు, లైబ్రరీలకి రూ. 50/–
విదేశాలకి : $10

ప్రతులకు :
కందుకూరి రమేష్ బాబు
ఇ.నం. 2–2–1123/1/ఎ, న్యూ నల్లకుంట,
రైల్వే ట్రాక్ వద్ద, శంకర్‌మఠ్, హైదరాబాద్ – 500 044
ఫోన్ : 9849106003
email: kollamangaram@yahoo.co.in

పుస్తకాలు అన్ని ప్రధాన పుస్తక కేంద్రాల్లోనూ లభిస్తాయి.

ముద్రణ : కర్షక్ ఆర్ట్ ప్రింటర్స్, విద్యానగర్, హైదరాబాద్ – 500 044

మృత్యువు గురించి వింటూ వస్తున్నాను.
ఇంటికి రాకముందు ఒక వార్త.
ఇంటికొచ్చాక మరో వార్త.
నాకిష్టమైన ఒక టీచరు మరణం.
అంతకుముందు నా స్నేహితుడి తాతయ్య మరణం.
ఒకరికొకరు ఏమీ కారు.
సామాన్యులు.
గౌండ్ల గోపయ్యగారు,
ఎల్.వెంకటయ్యసార్‌లు–వీరి స్మృతిలో
ఈ చిన్న పొత్తం.

## 1

వారం పది రోజుల క్రితం.

ఆంధ్రజ్యోతి కార్టూనిస్టు శంకర్‌తో అతడి బైక్‌మీద ఇంటికి తిరిగి వస్తున్నాను.

రేపు లీవ్ పెట్టాను, అన్నాడు శంకర్.

ఎందుకని అడిగితే, తన తాత చనిపోయాడట, ఫోన్ వచ్చిందట, అంత్యక్రియలకు వెళుతున్నానని చెప్పాడు.

అయ్యో, అనిపించింది.

ఒక్క క్షణం బాధ పడ్డాను.

మౌనంగా ఉండిపోయాను.

నడుపుతున్న శంకర్ కూడా మౌనంగా ఉన్నాడు.

రష్.

రాత్రి ఎనిమిది తొమ్మిది మధ్యకూడా రష్.

ట్రాఫిక్‌లో బండి కాస్త తొణికింది.

మీ తాత చనిపోయాడు సరే, మనం జాగ్రత్తగా ఉండాలి, అన్నాను.

జాగ్రత్తగా డ్రైవ్ చేయి. మనం పోతే వార్త అవుతాం, అనికూడా అన్నాను, నవ్వుతూ.

కదా, అన్నాడు శంకర్, నవ్వుతూనే.

మీడియాలో ఉన్నందున ఓ కార్టూనిస్టు, మరో జర్నలిస్టు పోతే అది వార్త అవుతుంది.

జిల్లా ఎడిషన్‌లో ఓ వార్త అవుతుంది.

ఆ కార్టూనిస్టు లేదా జర్నలిస్టు ఏదైనా ఒక రంగంలో విశేష కృషిచేస్తే అతడి మృతి తీరని లోటని కూడా అచ్చవుతుంది.

కానీ మా తాత మరణిస్తే?

మాకు చదువు చెప్పిన ఓ టీచరు మరణిస్తే?

మామూలు మనుషుల మరణం మామూలే.

కానీ శంకర్ వాళ్ల తాత తనకు చేతనైనంత మేరకు, తాను చేపట్టిన వృత్తిలో, ఏదో ఇంత చేసే ఉంటాడు. తప్పక అతడి కృషి ఆ ఊర్లో, వారి వాడకట్టులో, తమ బలగంలో చెప్పుకోదగినదే అయిఉంటుంది. కానీ అతడి గురించి ఎవరు రాయాలి?

నాకెప్పట్నుంచో ఒక కోరిక.

ఎవరి మరణం రోజైనా, వారి అంత్యక్రియల రోజైనా వెళ్లి వారి గురించి రాయాలి.

ఓ కరపత్రమైనా రాసి పంచిపెట్టాలి.

కనీసం, బతికిన ఆ మనిషికి అక్షర నివాళి ఇవ్వాలి.

ఇది నా మనసులోని తపన.

శంకర్ తన తాత పోయాడని చెబితే ఆయన గురించెవరైనా రాస్తే? అన్న ఆలోచన అందుకే వచ్చింది.

ఇలా ఆలోచించసాగాను.

ఆఫ్టరాల్, పత్రికల్లో ఓ పదేండ్లు పనిచేసిన వ్యక్తికి నివాళి సాధ్యం.

జీవితకాలం కృషి చేసి నిశ్శబ్దంగా అదృశ్యమయ్యే మానవతామూర్తులకు నివాళి ఉండదు.

ఆలోచించసాగాను.

నా ఆలోచనలు శంకర్‌కు చెబుతూ పోయాను.

మనం మీడియాలో ఉన్నందున మన గురించి తప్పక ఓ వాక్యమైనా మిగులుతుంది, అన్నాను.

బండి నడుస్తూనే ఉంది.

మా ఇద్దరి సంభాషణ ఈ వైపు మరలింది.

పొరబాటుగా ఏమైనా అయితే, మాపై ఎలాంటి వార్తలొస్తాయో సరదాగా ఊహించసాగాం.

ఇటీవలే చిరంజీవి శంకర్ కేరికేచర్ ప్రదర్శనను ఆరంభించాడు. అందుకే ముందు చిరంజీవి ఏమని స్టేట్‌మెంట్ ఇస్తాడు? ఆ తర్వాత ఇంకొకరు ఏమంటారు? ఇంకొకరు, ఇంకొకరు? ఇలా ఊహించి చెప్పసాగాడు శంకర్.

సామాన్యుల పరిచయ వ్యాసాల పేరిట నేనూ ఈ మధ్యే ఓ చిన్న పుస్తకం అచ్చేసి ఉన్నాను. అది కాసింత పేరు తేవడం వల్ల నేనూ నా గురించి ఊహించి చెప్పాను.

ఆ తర్వాత నా గురించి అతడు, అతడి గురించి నేనూ మృత్యువు అనంతరం వార్తా కథనాలు ఊహించి చెప్పుకున్నాం.

బైక్ ఈనాడు దాటాక మొదలైంది మా సంభాషణ. అది నెక్లెస్ రోడ్డు నుంచి సెక్రెటేరియేట్ దాటి కొత్తగా ప్రారంభమైన తెలుగుతల్లి బ్రిడ్జి మీదుగా బుద్ధుడి సాక్షిగా పోతూ ఇందిరా పార్క్ వద్ద ఆగినట్టు గుర్తు.

ఆ తర్వాత సంభాషణ వేరే దానిమీదికి మళ్లింది.

ఇలా పిచ్చాపాటి మామూలే.

రోజూ ఏదో ఒకటి మాట్లాడుకుంటాం.

ఇలాంటి సంభాషణలకు సీరియస్‌నెస్సేమీ ఉండదు.

ఆ మాట్లాడుకున్నది రాస్తే ఇలా అర్థం పర్థం లేనట్టు ఉంటుంది.

మొత్తానికి, ఆ రోజు ఇలా గడిచింది.

## 2

వారం పది రోజులు గడిచాయి.

అక్టోబర్ ఏడు.

శంకర్ నేనూ బండిమీద ఇంటికి తిరిగి వెళుతున్నాం.

మళ్లీ ఏదో సంభాషణ.

ఇద్దరం కలిసి ఇంటికి తిరిగి వస్తుంటే మధ్యలో ఓ ఇరానీ చాయ తాగడం అలవాటు.

చాయ తాగుతుండగా హఠాత్తుగా తాత ప్రస్తావన తెచ్చాడు శంకర్.

నల్లగొండలో తాత అంత్యక్రియల్లో జరిగిన సంఘటన ఒకటి చెప్పాడు శంకర్.

నేను అదిరిపడ్డాను.

## 3

నేననుకున్నట్టే తాతయ్య అంటే తాతయ్యే.

ఓ మామూలు మనిషే.

కానీ ఆ మనిషి చుట్టూ చాలా కథ వుంది.

గౌండ్ల గోపయ్య అంటే ఊర్లె చాలా పేరుందట.

ఆయన చావుకు ఊరంతా హాజరవ్వాల్సిందేనట.

కానీ అలా జరిగిందా, లేదు.

పోనీ ఆయన కులస్థులైనా హాజరయ్యారా? లేదు.

అలా కూడా జరగలేదు.

వారెవరూ హాజరుకాలేదు.

అంతిమయాత్ర బోసి పోయింది.

అందరూ గేట్లమీంచి చూసేవాళ్లే కానీ గేట్లు తెరుచుకోవు!

ఏమిటా అని ఆరాతీస్తే వీళ్లని కుల బహిష్కారం చేశారట.

కుల బహిష్కారం!

వెలి!

ఆశ్చర్యంగా అడిగితే వివరించాడు శంకర్.

తమ ఇండ్లలో శంకర్ వాళ్ల మరో తాత ఒకరున్నారు.

ఆయనకి పిల్లాజెల్లా లేరు.

ఆయన పోయారు.

ఆస్తి వదిలి పోయారు.

కుల పెద్దలు కూర్చొని ఆయన ఆస్తిని తలా ఇంత పంచారు.

అందరికీ పంచారు, ఇంటి చాకలికి పంచరా? అని చాకలివారు వాదన లేవనేత్తారు.

నిజమే కదా. అందరికీ పంచినప్పుడు ఇంటి చాకలికి కూడా పంచాలి, అని కులపెద్దలు కూడా అంగీకరించారు. కానీ ఎందుకో ఆ చాకలికి డబ్బులు పంచడం ఆలస్యమైంది.

శంకర్ వాళ్ల తాత చనిపోయేటప్పటికీ కూడా డబ్బులు చేతికి రాలేదు.

దాంతో ఆ చాకలాయన వచ్చి శంకర్ అన్నకు చెబితే, ఆ అన్నయ్య తన స్నేహితుడొకరిని ఆ పెద్ద మనుషుల వద్దకు పంపాడు, ఏమైందో కనుక్కురమ్మని! త్వరగా ఆ డబ్బులు చాకలికి అందేలా చూడమని చెప్పి పంపాడు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=107**